కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 30 జనవరి 2025
సంపుటి: 14, సంచిక: 301 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఏపీ డీజీపీగా హరీష్ గుప్తా



**అమరావతి జనవరి 29 (నిఘా న్యూస్):** కొత్త డీజీపీగా హరీశ్ గుప్తాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీకాలం ఈ నెల 31వ తేదీతో ముగియ నుండటంతో హరీశ్ గుప్తాను నియమించింది. కాగా ఎన్నికల సమయంలోనూ హరీశ్ డీజీగా బాధ్యతలు చేపట్టారు. 1992 బ్యాచ్ కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ డీజీగా ఉన్నారు.

## సౌదీలో ప్రమాదంలో... తొమ్మిది మంది భారతీయుల మృతి




2

# నేటినుంచి... వాట్సాప్ గవర్నెన్స్

**వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుబాటు లోకి పౌర సేవలు**

- మురుగు, లీకేజీలు, రోడ్లు గుంతల ఫొటోలు తీసి పెట్టొచ్చు
- వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేయనున్న వాట్సాప్
- మొదటి దఫాలో అందుబాటులోకి 161 సేవలు
- ప్రభుత్వ సమాచారంతో పాటు, ప్రజల వినతులకు అవకాశం
- ఫిర్యాదులు ఇవ్వాలనుకుంటే, సెల్ నంబరుకు మెసేజ్ చేస్తే, వెంటనే వారికి, లింక్ వస్తుంది
- ఒకేసారి కోట్ల మందికి సమాచారం
- పౌరసేవలపై అధికారులతో చంద్రబాబు సమీక్ష



**అమరావతి జనవరి 29(నిఘా న్యూస్):** దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సవిరీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు, ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏద్కెనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే, ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు భారీవర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. విరీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా, ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. విరీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. విరీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ ..మిగతా 2లో



# ఫిబ్రవరిలోనే... పంచాయతీ ఎన్నికలు!

**వీలైనంత త్వరగా రిజర్వేషన్ల ప్రక్రియ**

**ఫిబ్రవరి రెండు తరువాత కేబినేట్ చర్చ**

**మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్ జనవరి 29(నిఘా న్యూస్):** పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సవిరీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు ..మిగతా 2లో

## పట్టభద్రులు ఉపాధ్యాయ... ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్, 27న ఎన్నికలు**

2



# పుణ్యం కోసం పోతే ప్రాణాలే పోయాయి

**మహా కుంభమేళాలో భారీ విషాదం**

**తొక్కిసలాటలో 30 మంది మృత్యువాత**

**మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు**

**కోట్లాది మంది వచ్చినా సాఫీగా సాగిన మహాకుంభ మేళాలో అపశృతి**

**ప్రయాగరాజ్ జనవరి 29 (నిఘా న్యూస్):** మౌనీ అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 30 మంది మృతి చెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం ..మిగతా 2లో



## ఆన్‌లైన్ మోసాల గుట్టు రట్టు

**ఎనిమిది రాష్ట్రాల ఆపరేషన్‌తో బట్టబయలు**

**దేశ వ్యాప్తంగా మొత్తం 576 కేసులు**

**మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు**

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**

2

# రూ.16,300 కోట్లతో... నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్

**ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటే కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుంది**

**సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**



**న్యూఢిల్లీ జనవరి 29 (నిఘా న్యూస్):** క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం విరీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ..మిగతా 2లో



## కాచివాని సింగారంలో... కూల్చివేతల డ్రామాలు

2

**బేరం కుదిరితే నిర్మాణాలు తెగితే కూల్చివేతలు**

**ఘట్కేసర్ రెవెన్యూ అధికారుల విధానం**

**అధికారులకు నేతలకు కాసులు కురిపిస్తున్న సర్వే నంబర్ 66 ప్రభుత్వ స్థలం**

**లక్షలాది రూపాయలు సమర్పించుకుని సమిధలు అవుతున్న పేదలు**

## గతంలో రుణమాఫీ పేరుతో... రైతులను మోసం చేసిన బీఆర్ఎస్

**రైతులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు**

**గతంలో రుణమాఫీ**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి**

2

## ఎనిమిది లక్షల కోట్లు... లూటీ చేసిన జగన్

**జగన్ విలాసాలు, జల్సాలకు రూ. 19,871 కోట్లు**

**10 లక్షల కోట్ల అప్పుకు ఏడాదికి**

**ఏడాదికి లక్షా 40 వేల కోట్ల చెల్లింపులు**

**కూటమి ప్రభుత్వానికి గుదిబండలా మారిన జగన్ అప్పులు**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

2

## విజయాల చరిత్రను సృష్టించిన ఇస్రో

**వందో రాకెట్ ప్రయోగం విజయవంతం**

**నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15**

**హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు**



2



## సౌదీలో ప్రమాదంలో... తొమ్మిది మంది భారతీయుల మృతి

న్యూఢిల్లీ జనవరి 29(నిఘా న్యూస్): సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మృతుల కుటుంబ సభ్యులతో పాటు భారత్‌లోని అధికారులతో నిరంతరం మాట్లాడుతున్నామనివారికి పూర్తి సహకారం అందిస్తున్నట్లు 'ఎక్స్'లో తెలిపింది. అయితే, ఈ ప్రమాదం ఎలా జరిగింది, మృతులు ఏయే ప్రాంతాలకు చెందినవారనే వివరాలు మాత్రం తెలియలేదు. 'సౌదీ అరేబియా పశ్చిమ ప్రాంతంలోని జిజాన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది భారతీయులు మరణించడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. బాధిత కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాం. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ పూర్తి సహకారం అందిస్తోంది. భారత్‌లోని అధికారులు, బాధిత కుటుంబాలతో టచ్‌లో ఉన్నాం. ఈ ఘటనలో గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. మరిన్ని వివరాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు 8002440003(టోల్ ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301 ఏర్పాటు చేశాం' అని పేర్కొంది. మరోవైపు, ఈ విషాద ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. ప్రమాదంలో భారత పౌరుల మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. బాధిత కుటుంబాలతో సంప్రదింపులు జరుపుతోన్న జెడ్డాలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## కాచివాని సింగారంలో... కూల్చివేతల డ్రామాలు

ఘట్కేసర్ జనవరి 29 (నిఘా న్యూస్): కాచవాని సింగారం సర్వే నెంబరు 66 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు కూల్చివేతల డ్రామాలు రక్తి కట్టిస్తున్నాయి. సర్వేనెంబర్ 66 ప్రభుత్వ స్థలం అటు అధికారులకు ఇటు నేతలకు లక్షలాది రూపాయలను సంపాదించి పెడుతుంది అనడంలో సందేహం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఇక్కడి కబ్జాలను మాత్రం అరికట్ట లేకపోతున్నారు. అదే సమయంలో బేరాలు కుదరక కూల్చివేతలు సైతం చేపట్టడం ప్రజలను గందరగోళానికి గురిచేస్తుంది. ఈ ప్రభుత్వ స్థలంలో జర్నలిస్టులు సైతం పాగా వేసేందుకు ప్రయత్నాలు చేశారని వినికిడి. అయితే ఎవరైనా సరే మాకు లంచాలు ఇవ్వనిదే ఇక్కడ కట్టుకోవడం కుదరదని, నేతలు అధికారులు స్పష్టం చేయడంతో వారు తమ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు తెలిసింది. అయినా ప్రభుత్వ భూమిని అడ్డుపెట్టుకొని బోగస్ పట్టా సర్టిఫికెట్ల దందా యధేచ్ఛగా కొనసాగుతుంది. అదే సమయంలో వాటికి అనుమతులు ఇచ్చేందుకు గతంలో సర్పంచిగా పనిచేసిన ఓ నేత పేరుతో పంచాయితీ ముద్రలను సృష్టించి సంతకాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇంత జరుగుతున్నా స్థానికులు అనేకసార్లు ఫిర్యాదు చేసినా,ఏ అధికారి స్పందించక పోవడం గమనార్హం. ఇకనైనా హైడ్రా అధికారులు సర్వేనెంబర్ 66 లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంలో అనేకమంది పేదలు లక్షలాది రూపాయలు సమర్పించుకుని అధికారులు, నేతల మధ్య సమిధ లవుతుండడం ఆందోళనకరమైన విషయం. ఇకనైనా అధికారులు ఈ వ్యవహారం పై సమగ్ర సర్వే జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని భవిష్యత్తు అవసరాల కోసం ఆ స్థలాన్ని వాడుకోవాలని సూచించారు.

## ఫిబ్రవరిలోనే... పంచాయతీ ఎన్నికలు!

మొదటి పేజీ తరువాయి...

అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో పల్లెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే, ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయ నిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి 1న సర్పంచ్ పదవీకాలం ముగియగా, ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# పుణ్యం కోసం పోతే ప్రాణాలే పోయాయి

మొదటి పేజీ తరువాయి...

వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు విరీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి, ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా



గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడిరచారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

మొదటి పేజీ తరువాయి...

వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే, ఈ నంబరుకు మెసేజ్ చేస్తే, వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి, వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది, ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి వీరికు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చు.

## గతంలో రుణమాఫీ పేరుతో... రైతులను మోసం చేసిన బిఆర్ఎస్

హైదరాబాద్ జనవరి 29 (నిఘా న్యూస్): రైతులకు సంబంధించి బిఆర్ఎస్‌కు ఏనాడు చిత్తశుద్ధి లేదని, గతంలో వారు చేసిన రుణమాఫీ వ్యవహారమే ఇందుకు నిరదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఇప్పుడు అది మరచి పోయి తమను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. భూమికి, విత్తనానికి మధ్య ఎలాంటి బంధం ఉందో, రైతులతో కాంగ్రెస్ పార్టీకి అలాంటి బంధమే ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష రుణమాఫీని కూడా ఏకకాలంలో చేయలేదని తద్వారా రైతులపై రూ.11,145 కోట్ల మేర వడ్డీ భారం పడిరదన్నారు. గతంలో నాట్లు వేసే సమయం కాదు.. కోతల సమయానికి కూడా రైతుబంధు అందించలేదని విమర్శించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం.. ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.72 వేల కోట్ల నిధులు వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించినట్లు తుమ్మల చెప్పారు. 'పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ రైతులు పడిన ఇబ్బందులు గమనించాం. వారి కన్నీరు తుడవడమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతు రుణమాఫీ చేశాం. వరికి బోనస్ మా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. సాగు చేసే రైతులకు నిజమైన భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ప్రారంభించాం. గత ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా మారిన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నాం. రైతును రాజును చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

# విజయాల చరిత్రను సృష్టించిన ఇస్రో

తిరుపతి జనవరి 29 (నిఘా న్యూస్): ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహకరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్



ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉన్నత్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లోకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల గుట్టు రట్టు

హైదరాబాద్ జనవరి 29(నిఘా న్యూస్): అమాయకులను టార్గెట్ చేసుకుని ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ఎనిమిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్ జరిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడిరచారు. బుధవారం హైదరాబాద్‌లో సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొత్తం 576 కేసులు నమోదు కాగా వాటిలో తెలంగాణలో 74 కేసులు, హైదరాబాద్‌లో 33 కేసులు నమోదు అయినట్లు వివరించారు. ఈ ఆన్‌లైన్ మోసాల కారణంగా రూ. 88.3 కోట్ల మేర బాధితులకు నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ఈ కేసుల్లో మొత్తం రూ. 2.87 కోట్లు ఫ్రీజ్ చేశామని వెల్లడిరచారు. ఈ కేసులో ముగ్గురు కీలక సూత్రదారులు ఉన్నారన్నారు. ముంబైకి చెందిన చెందిన జునైద్ నగదును, క్రిప్టో కరెన్సికి మారుస్తున్నాడని వివరించారు. ఆ క్రమంలో డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు వైద్యులు మోసపోయారని విశదీకరించారు. గుర్తు తెలియని యాప్స్, గ్రూప్స్‌లో చేరవద్దంటూ ప్రజలకు సీవీ ఆనంద్ సూచించారు. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక సైబర్ క్రైం విషయంలో అవగాన చాలా ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ సుప్రీంకోర్టు పేరుతో ఫేక్ ఆర్డర్ తయారు చేశారన్నారు. అలాగే వీరీ కేసు క్లోజ్ చేస్తాం నగదు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడంతో, మూడు కోట్ల ఎఫ్‌డీలను నిందితులకు చెల్లించారని తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇక ఈ వ్యవహారంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సైతం సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి అన్ని బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు సైతం హాజరయ్యారని వివరించారు. అయితే సైబర్ క్రైం అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బ్యాంకు అధికారులకు ఆయన సూచించారు. దీనిపై ఓ కమిటీ ఏర్పాటు చేశామని, ఆ నివేదిక అందజేసిన వెంటనే చర్యలు చేపడతామని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ఇక నిందితులు మూడు రకాల సైబర్ క్రైమ్‌కు పాల్పడ్డారని వివరించారు. ఇందులో 52 మంది నిందితుల ప్రమేయం ఉందన్నారు. అలాగే ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. ఫేస్ బుక్ బ్రౌజింగ్‌తోపాటు వాట్సప్ గ్రూప్ ద్వారా నిందితులు ఆకర్షిస్తున్నారన్నారు. వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని రూ. 93 లక్షల ట్రేడిరగ్ ఫ్రాడ్ చేశారన్నారు. మరో బాధితుడు అయితే, రూ. 2.06 లక్షల మేర విడతల వారీగా నగదు కోల్పోయాడన్నారు. అనీషా యాప్ ద్వారా వాట్సప్ గ్రూప్‌లో ఇన్వెస్ట్ చేసి మోసపోయాడరన్నారు. మ్యూల్ అకౌంట్ ఓపెన్ చేసి, బ్యాంకు అధికారుల సహకారంతో ఫ్రాడ్ చేస్తున్నారని చప్పారు. విద్యావంతులు సైతం మోసపోతున్నారని చెప్పారు. గతేడాది రూ. 3, 500 కోట్లు సైబర్ క్రైమ్ ద్వారా మోసం జరిగిందని వివరించారు. అయితే ఈ కేసుల్లో కేవలం 13 శాతం మేరకే రికవరీ అయిందన్నారు. సైబర్ క్రైమ్‌లో నగదు రికవరీ కావడం చాలా కష్టమనన్నారు. అయితే ఈ మోసాలపై అవగాహనం చాలా ముఖ్యమన్నారు. నిందితులు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందిన వ్యక్తులు కావడంతో ఈ కేసులు దర్యాప్తు చేయడం చాలా కష్టతరంగా మారుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు.

## పట్టభద్రులు ఉపాధ్యాయ... ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

### ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్, 27న ఎన్నికలు

హైదరాబాద్ జనవరి 29(నిఘా న్యూస్): తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడిరచనున్నారు. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగ నున్నాయి. వరంగల్, ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్‌నిజామాబాద్, ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్ ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10,నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

## రూ.16,300 కోట్లతో... నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడిరచారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఎనిమిది లక్షల కోట్లు... లూటీ చేసిన జగన్



నంద్యాల జనవరి 29 (నిఘా న్యూస్): గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుద్దిబండలా మారాయని, జగన్ కుటుంబ లూటి రూ. 8 లక్షల కోట్లు, జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ. 19,871,35 కోట్లు ఆవిరిలా అయ్యాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఒక ప్రకటన ద్వారా జగన్ దుబారా ఖర్చు చేసిన నిధుల వివరాలు తెలిపారు. రూ.10 లక్షల కోట్లు అప్పు, ఏడాదికి రూ. 71 కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం, ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు. గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని, అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడిందని, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందని ఎంపీ శబరి అన్నారు. జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని, ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారని ఆమె ఆరోపించారు. జగన్ విలాసాలు, జలాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19.871.35 కోట్లని ఎంపీ శబరి ఆరోపించారు. విశాఖ భూముల కుంభకోణంలో కుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లు, అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్కు అనుమతులు. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని, ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడని . టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారని, చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఆమె ఆరోపించారు. అన్ని కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని, ఇది నేడు చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైందని, రాష్ట్ర ప్రజలపాలిట శాపంగా మారిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతపూర్, జనవరి 28 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లోని భగాయత్ కాలనీలలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కాలనీ వాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భగాయత్ కాలనీలలో పెండింగ్ లో ఉన్న పనులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. బాలకృష్ణ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ప్రోటోకాల్ ప్రకారం జయంతి, వర్ధంతి కార్యక్రమానికి పూలమాలలతో అలంకరణ చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ స్పందిస్తూ వీలైనంత త్వరగా రామంతపూర్ డివిజన్ సమస్యలను అభివృద్ధికై అన్నివేళలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కొలిమిచేలిమి స్వామి, పడిగం నాగేష్, గొలుసుల స్వామి, నాగరాజ్, రామచందర్, సిహెచ్ రాములు, తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ లక్ష్యం



**మల్లాపూర్, జనవరి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ డివిజన్ కు చెందిన పి.లక్ష్మి అనారోగ్య సమస్య కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేయడంతో, అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రెండున్నర లక్షలు మంజూరు చేయించి, ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న సామాన్యులను ఆదుకోవడమే ప్రజా పాలన లక్ష్యమని పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేత



**ఇల్లందు, జనవరి 29 (నిఘా న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ పాయం స్వాతి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు ఆధ్వర్యంలో బాలాజీ నగర్ గ్రామపంచాయతీ నివాసులైన కడియాల సాయి భార్గవ్, జిగట మంగయ్యకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ నాగార్జున్ తాటి బిక్షం తాటి రాంబాబు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మడత వెంకట్ గౌడ్




**ఇల్లందు, జనవరి 29 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని ఆరో వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తోట లలిత శారద భర్త, కొద్ది రోజుల క్రితం అనారోగ్యముతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు, అలానే, పట్టణములోని నాలుగో వార్డులో ఇటీవల లోన్ వేధింపులకు గురై మృతి చెందిన సంతోష్ లోద్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తదుపరి పట్టణంలోని 17వ వార్డుకు చెందిన బాలసాని సుభాష్ గౌడ్ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో కాలం చేయగా వారి చిత్రపటానికి పూలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. వాళ్లకు మనో ధైర్యాన్ని కల్పించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, జనవరి 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలో 4 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే చౌడేశ్వరి మాత జాతర సందర్భంగా పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుంచి వనపర్తి వెళ్ళు వాహనాల దారి మళ్లించినట్లు స్థానిక ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. పెబ్బేరు సంత బజార్ నుంచి జర్నలిస్ట్ కాలనీ మీదుగా జూరాల ప్రధాన ఎడమ కాలువ వెంట వెళ్లాలని తెలిపారు. ఈ నిబంధనలు ఉత్సవాలు కొనసాగే వరకు అమల్లో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

# డిగ్రీ కళాశాలకు ప్రభుత్వ స్థలం మంజూరు

- ఫలించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కృషి
- ఎమ్మెల్యేను సత్కరించిన డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం



**ఉప్పల్, జనవరి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వంత స్థలం లేక ప్రభుత్వ పాఠశాలలో చాలా కాలం నుండి కాలేజ్ నడుస్తుంది. డిగ్రీ కళాశాల కి స్థలం మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కళాశాల అధ్యాపక బృందం అడగగా వెంటనే ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు వద్ద స్థలం కేటాయించాలని కోరడం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీధర్ బాబు స్థలం మంజూరు చేయడం జరిగింది. కళాశాల యాజమన్యం మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. వారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రసాద్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ గీత, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, అన్య బాల కృష్ణ, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, జెట్ట కిషోర్, సుక్క కిరణ్, ఇంద్రయ్య, బింగి భరత్ ,కడిగ శేఖర్, రాజు, ఐలేష్ మహేందర్, శ్రీనివాస్ చారి, లింగంపల్లి ప్రభాకర్, యుగెందేర్ రెడ్డి, రోశయ్య మనీష్, రాజు లింగాయత్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాల నిర్మూలన



### సీసీ కెమెరాలపై అవగాహన కార్యక్రమం

**పెబ్బేరు, జనవరి 29 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని బునియాదిపురం గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సీసీ కెమెరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని మరియు టెక్నాలజీ ద్వారా ప్రజలకు మరింత దగ్గర సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని తెలిపారు. అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సిసి కెమెరాలు బాగా ఉపయోగపడతాయని సీసీ కెమెరాలు ఫుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపినారు.సీసీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని అదే కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కూడా ఉపకరిస్తాయి అన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుల్ తో సమానమని, 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తదనంతరం గ్రామ పెద్దలు నాయకులు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు, విజయ్ గౌడ్,వనం మల్లేష్ యాదవ్, గ్రామ పెద్దలు బాలస్వామి, కురుమన్న, విష్ణు, నాగన్న, శివరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది అశోక్, కురుమన్న యువకులు పాల్గొన్నారు.

# పుట్టకొండ స్వామి వారి అధ్యయ నోత్సవాలు ప్రారంభం



**పెదపూడి, జనవరి 29 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో స్వయంభుగా వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి ఈనెల 29 తేది బుధవారం నుండి ఫిబ్రవరి 2 తేదీ ఆదివారం వరకు పగళ్ పత్తు, రెండవ తేది ఆదివారం నుండి 6 తేది గురువారం వరకు రాపత్తుగా అధ్యనోత్సవాలు తరువాత7వ తేదిశుక్రవారం నుండి 13వ తేది గురువారం వరకు శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతాయి అని ఆలయ అర్చకులు పిసపాటి గోపాలకృష్ణచార్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వద్దాది సత్తిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం స్వామివారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని కనుక యావన్మంది భక్తులు స్వామివారిని దర్శించి తరించవలసిందిగా కోరారు. ఆలయ ధర్మకర్త అనంత గోపాలచార్యులు మాట్లాడుతూ వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మహిమాన్విత దేవాలయంగా పురాణాల్లో పేర్కొనబడింది. కనుక భక్తులందరూ భీష్మ ఏకాదశి రోజు జరుగు రథయాత్రలో పాల్గొని స్వామివారి దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు.

# గద్దర్ కు ప్రజల నివాళులే అవార్డులు

### గద్దర్ పై బండి వ్యాఖ్యలు ఉపసంహ రించుకోవాలి



**హనుమకొండ, జనవరి 29 (నిఘా న్యూస్):** అంబేద్కర్ మార్గాన్ని, భారత రాజ్యాంగాన్ని గ్రామాలకు పరిచయం చేసి మహానీయుల ఆలోచనలపై పనిచేయాలని పిలుపునిచ్చిన గద్దరన్నకు ప్రజల నివాళులే అవార్డులని,ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన అసంబద్ధమైన వాఖ్యాలను ఉపసంహరించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ వారు మాట్లాడుతూ గద్దర్ జీవితాంతం ప్రజల విముక్తి కోసం, నవ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం గద్దరన్న పోరాటం చేశారని గుర్తు చేశారు.గద్దరన్న ఏనాడూ అవార్డుల కోసం పని చెయ్యలేదని, లెక్కచేయలేదని,మౌళిక వసతులు మానవవిలువలు అందే వరకు గద్దర్ ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచి పోతాడన్నారు. కేంద్ర మంత్రి హోదాలో రాజ్యాంగ బద్ధ పదవిలో ఉండి రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం తగదన్నారు. వేంటనే రాష్ట్ర ప్రజలకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలని హెచ్చరించారు. ఈనెల 31 న హైదరాబాద్ లో గద్దర్ జయంతోత్సవం ఈనెల 31న శుక్రవారం రవీంద్ర భారతిలో జరిగే గద్దర్ 77 జయంతోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే జయంతోత్సవానికి తరలి రావాలని కోరారు. గద్దరన్న జయంతిని అధికారికంగా జరపాలని ప్రభుత్వం జిఓ జారి చేసినందున అధికారికంగా జరపాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ కోరారు.

# అమావాస్య రోజు అన్నదానం పుణ్య కార్యక్రమం



**బాలాపూర్, జనవరి 29 (నిఘా న్యూస్):** అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని పురాణాలు చెబుతున్నాయని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ తెరేటిపల్లి శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం మౌనీ అమావాస్య సందర్భంగా జిల్లెల గూడలోని నూతనంగా నిర్మిస్తున్న కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతల సహాయంతో అమావాస్య అన్నదాన ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది భోజనాలు చేశారని తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమని నిర్వాహకులు తెలిపారు. సుమారు రెండు సంవత్సరాలనుండి నిరాటంకంగా అన్నదానం కొనసాగుతుందని, ఎవరైనా అమావాస్య రోజు అన్నదానం చేయాలనుకుంటే తమ ఆలయం కమిటీని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పి ఎస్ ఆర్ సి మూర్తి, ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్, కోశాధికారి గందే వెంకటేశ్వర్లు, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా యువజన సంఘం అధ్యక్షులు బొగ్గారపు ఆంజనేయులు గుప్తా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయంలో అమావాస్య సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారు ఉత్సవమూర్తులను సుందరంగా పూలమాలతో అలంకరించారు. ఆలయం నుంచి స్వామి అమ్మవారు బయలుదేరి భరద్వాజ తీర్థానికి చేరుకుని అక్కడ భరద్వాజ మహర్షి కోరిక మేరకు స్వామి అమ్మ వారికి అభిషేకాలు నిర్వహిస్తారు. కలస్థాపన పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వామి అమ్మవారికి పాలు పెరుగు తేనె సుగంధ ద్రవ్యాలతో స్వామి అమ్మ వరకు అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాపిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, జనవరి 29 (నిఘా న్యూస్):*

## ఏకశిలా పాఠశాలలో ఘనంగా ఎన్లైట్మెంట్ వేడుకలు



**గద్వాల, జనవరి 29 (నిఘా న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక ఎర్రవల్లి లోని ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం జరిగిన ఎన్లైట్మెంట్ డే వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డా.గౌరు తిరుపతి రెడ్డి ఎన్ వి సాంబయ్య, కమాండెంట్ ఆఫ్ టెన్త్ బెటాలియన్, డిఎస్పి శ్రీనివాస్, పాణి, ఈసీజీ డైరెక్టర్ శివప్రసాద్ విద్యావేత్త సాంబయ్య పోతురాజు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకై తన ఇన్స్టిట్యూషన్ ఎన్నో సదుపాయాలు చేకూర్చిందని వాటిని విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలని సర్వతో ముఖాభివృద్ధి చెందాలని ఆశించారు. సాంబయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో మంచి విద్యా ప్రమాణాలను అందించాలని ఆశతో చైర్మన్ అన్ని వసతులు కల్పించారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోనే భాగంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు క్యాంపస్ ఇన్చార్జి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శ్రీ శివశంకర దేవాలయంలో అన్నదానం



**ఉప్పల్, జనవరి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీ శివశంకర మహాకాళి దేవాలయంలో పుష్య మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహాకాళి దేవి ప్రత్యేక అలంకరణ, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మెన్ లాలుకోట వెంకట చారి, ఉప్పోజి బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,శమిర్ పేట హనుమంతు రెడ్డి,ఎసురి యాదగిరి,బజార్ జగన్నాథ్ గౌడ్,పిట్టెల రాం చందర్,శ్రీనివాస్ రావు,శ్రీనివాస్ గౌడ్, మందుముల అంజిరెడ్డి, మామిల్ల బాల్ రాజు, శ్రీనివాస్, మల్లేశ్, మహేష్, సంతొష్,సాయి,శివ,ఉపేందర్, బింగి దశరథ్ గౌడ్, శ్రీకాంత్ చారి,పాపయ్య గౌడ్,మల్లేశ్,ముదిగొండ రవి,జంగయ్య, తురాయి దాస్,మహేందర్, కృష్ణ,నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మొహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్,సాయిరాం,గౌతమ్ చారి,సంతోష్ కుమార్,అశోక్ గౌడ్,తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగం విశిష్టత పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**రామంతపూర్, జనవరి 29 (నిఘా న్యూస్):** భారతదేశ వజ్రోత్సవాల సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు 15 స్కూల్స్ నందు నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన 100 మంది విద్యార్థులను గుర్తించి 75 ఏండ్ల భారత రాజ్యాంగం, విశిష్టత అంశంపై పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఫిబ్రవరి 2వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రవీంద్రభారతిలో జరుగు కల్చరల్ ప్రోగ్రాం నందు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి వీరయ్య, సెయింట్ జాన్స్ హై స్కూల్ కరస్పాండెంట్ రామ్ రెడ్డి, మదర్స్ ఇంటిగ్రల్స్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ, హైదరాబాద్ జిందాబాద్ ప్రతినిధులు భీష్మ చారి, ఎర్రం శ్రీనివాస్, సత్యనారాయణ, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్



**భువనగిరి, జనవరి 29 (నిఘా న్యూస్):** భువనగిరి జనవరి గాంధీ భవన్ లో మంత్రి కోమటిరెడ్డిని కలిసిన భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్. ఈ సందర్భంగా భువనగిరి అభివద్ధిపై చర్చించి తగు ప్రణాళికను రూపొందించాలని కోరారు. ఇటీవల ప్రజాపాలన ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగస్వామ్యం కల్పించి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా నియామకం జరిగేలా ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి,హీరేకార్ శ్రీనివాస్ చామల యువసేన జిల్లా అధ్యక్షులు, సుబ్బురు సిద్దేశ్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆరోగ్యాలను కాపాడటం సామాజిక బాధ్యత

### సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డా.కొనకళ్ళ సుధారాణి



**అశ్వరావుపేట, జనవరి 29 (నిఘా న్యూస్):** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి, సరైన దారి కూడా లేని అటవీ ప్రాంతంలో ఉన్న అశ్వరావుపేటలో అడవి మధ్యలో ఉన్న పెద్ద మిద్దె గిరిజనులకు నిత్యావసర సరుకులు అందజేశారు. గ్రామంలో ఆదివాసీలు పోషకాహారం పేదరికం వల్ల పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అని తెలుసుకొని ఆదివాసి ప్రజలు ఇబ్బంది పడటం అనారోగ్యానికి గురి కావడం, విషయాలను తెలుసుకున్న ఆమె బుధవారం ఆదివాసీలు ఉంటున్న ప్రాంతానికి వెళ్లారు. అక్కడ నివాసం ఉంటున్న 20 కుటుంబాలకు నిత్యావసరాలు అందించారు. సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె వివరించారు. అనంతరం ఆదివాసీలకు ఆరోగ్య సూచనలు చేశారు.

## రైతు భరోసా దరఖాస్తుల పరిశీలన



**నిజాంపేట్, జనవరి 29 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో బుధవారం రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడి సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలను ఏవో అధికారి ఆసియా బేగం మాట్లాడుతూ కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ ఆయన రైతులు ఉంటే జనవరి 31 లోగా దరఖాస్తు చేసుకోవాలి. పట్టాదారులు పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డ్ జిరాక్స్ అప్లికేషన్ ఫారం పూరించి దరఖాస్తు చేసుకోవాలి, లేదా సంబంధిత క్లస్టర్ ఏఈఓ లను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతుబంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేత



**తూప్రాన్, జనవరి 29 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన బేతి నరసింహారెడ్డి అనారోగ్యం బాగోలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడం జరిగింది. ఇందుకుగాను సీఎం సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకోగా మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో సీఎం సహాయనిధి మంజూరు కావడం జరిగింది. ఈ క్రమంలో గుండ్రెడ్డిపల్లి తాజ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి చేతుల మీదుగా 39 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితుడికి అందజేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరంలా ఉండడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె ప్రశాంత్, యూత్ అధ్యక్షులు పవన్, చింతల రవి, శేఖర్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

**శేరిలింగంపల్లి, జనవరి 29 (నిఘా న్యూస్):** ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కరం కోసం నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మియాపూర్-2 డిపో మేనేజర్ వి. వెంకటేషం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రయాణికులు తమ సమస్యలను ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోన్ లో సంప్రదించాలని తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ అబివృద్ధికి 9959 226 420 ఫోన్ నంబర్లో సంప్రదించి తమ సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.

# కుటుంబ సభ్యుల మద్దతు లేకుండా పైకి ఎదగలేము

- తన పదవీకాలంలో అండగా నిలిచిన తల్లిదండ్రులు అన్నదమ్ములకు సన్మానం
- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి





**ఘట్ కేసర్, జనవరి 29, (నిఘా న్యూస్):** ఎవరికైనా ఫ్యామిలీ సపోర్టు ఉంటే ఆ వ్యక్తి ఎంత ఎత్తుకైనా ఎదగగలడు అనడానికి నిదర్శనం నా ఫ్యామిలీ అని గర్వంగా ఫీల్ అవుతున్న పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఒక వైపు తల్లిదండ్రుల ఆశీర్వాదం, మరోపక్క అన్న వదినల దీవెన, మరోపక్క తమ్ముడి అండదండలు పుష్కలంగా నాకు ఉన్నాయి కనుక ఈ స్థాయికి ఎదిగానని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు. నా తండ్రి బోయపల్లి మల్లారెడ్డి గ్రామ రాజకీయాలలో కీలక పాత్ర పోషించేవారు. వారు ఎవరి పక్కన నిలిచి మద్దతు తెలుపుతారో వారే నెగ్గుతారు. ఇలా మంచి వ్యక్తులను ఎన్నుకొని గ్రామ అభివృద్ధికై వ్యక్తులను పోటీలో నిలిపేవారు. మల్లారెడ్డి గతంలో సింగిల్ విండో డైరెక్టర్ గా, సింగిల్ విండో వైస్ చైర్మన్ గా, గ్రామ పంచాయతీ సభ్యుడుగా పనిచేసి రైతులకు గ్రామ ప్రజలకు ఎంతో సేవ చేశారు. అదేవిధంగా కొండల్ రెడ్డి, అన్న బోయపల్లి సత్తిరెడ్డి డైరెక్టర్ గా పని చేసి ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత ఆ ఫ్యామిలీకి ఉంది. తమ్ముడు రాజేశ్వర్ రెడ్డి అన్న వెంట తోడునీడగా ఉండి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవలు అందించారు. ఫ్యామిలీ అంతా ప్రజాసేవకై నిలిచారు. అందుకే నా ఫ్యామిలీని చూస్తే నాకెంతో గౌరవమని కొండల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పోచారం మున్సిపాలిటీ చైర్మన్ గా పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం తండ్రి బోయపల్లి మల్లారెడ్డి తల్లి లక్ష్మమ్మ, అన్న సత్తిరెడ్డి దంపతులను, కొండల్ రెడ్డి సతీసమేతంగా వచ్చి వారికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకోని వారికి శాలువ కప్పి మెమోటోనందించి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తమ్ముడు రాజేశ్వర్ రెడ్డి, స్వప్నలను కలిసి వారికి శాలువా కప్పి మెమోటోను ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది

### జల్పల్లి మున్సిపల్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ షేక్ జహంగీర్



**పహాడీ షరీఫ్, జనవరి 29 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలో రానున్న స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జల్పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకింది నవీన్ గౌడ్, సయ్యద్ నవాజ్ లతో కలిసి జల్పల్లి లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి కాంగ్రెన్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ హస్తగతం చేసుకుంటుందన్నారు. మహేశ్వరం నియోజక వర్గం అభివద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయలతో కంపెనీలు ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్, బిజెపి నాయకులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులకు పట్టం కడతారన్నారు.

# గురువాయూరప్ప.. ట్రస్ట్ బోర్డ్ ఆక్రమాలపై ఎమ్మార్వోకు ఫిర్యాదు



### పార్కు స్థలాన్ని పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని మండిపాటు

**అంబర్ పేట, జనవరి 29 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయూరప్ప శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డ్ అవకతవకలు, ఆక్రమాలపై విచారణ జరిపించాలని దేవాలయ పరిరక్షణ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం దేవాలయ పరిరక్షణ కమిటీ సభ్యులు, గురుస్వాములు శేఖర్ రెడ్డి, చంద్రమౌళి, అచ్చిని మహేష్, సతీష్ ముదిరాజ్, తిరుపతి గుప్తా, తవిటి వెంకటేష్ ముదిరాజ్, హేమచంద్రరావు, బుజ్జి మురళీమోహన్, గణేష్, ఆవుల రాములు, బొట్టు శీను, సత్యనారాయణ తదితరులు అంబర్ పేట తహసిల్దార్ వీరాబాయిని కలిసి ఫిర్యాదు చేశారు. దేవాలయం పక్కనున్న స్థలం పార్కు స్థలమని, గురువాయూర్ శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ బోర్డ్ ఆక్రమంగా ఆ స్థలాన్ని పార్కింగ్ కు ఉపయోగిస్తుందని వారు ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఇక్కడ సంస్కృత పాఠశాల ఉండేదని, ట్రస్ట్ బోర్డ్ దానిని వేరేచోటికి తరలించి కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని అక్రమంగా తమ ఆధీనంలో ఉంచుకుందని అయ్యప్ప స్వాములు పేర్కొన్నారు. ఈ స్థలంపై సర్వే చేయించి నిజా నిజాలు తేల్చాలని వారు ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ దేవాలయానికి భక్తులు ఇచ్చే విరాళాలు, కానుకలకు సంబంధించి లెక్క పత్రాలు లేవని స్వాములు ఆరోపించారు. అలాగే దేవాలయం కమిటీ సభ్యులు, ఇక్కడ పనిచేసే సిబ్బంది, భక్తుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. గురువాయూర్ శ్రీ కృష్ణ మందిరం ట్రస్ట్ ఆక్రమాలపై త్వరలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు అయ్యప్ప స్వాములు తెలిపారు.

# ప్రకృతి పరిరక్షణలో నేను సైతం.. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**హైదరాబాద్, జనవరి 29 (నిఘాన్యూస్):** పర్యావరణ సమతుల్యతలో కీలకమైన- ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 10వ తరగతి లోపు విద్యార్థిని విద్యార్థులకు "ప్రకృతి -పర్యావరణం" అనే అంశంపై 'పర్యావరణ పరిరక్షణలో నేను సైతం' పేరుతో ఆన్ లైన్ చిత్రలేఖన పోటీ నిర్వహించనున్నట్లు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య తెలిపారు. ఈ నేచర్ పెయింటింగ్ కాంపిటేషన్ లో 13 ఏళ్ళ లోపు వారు జూనియర్ గా, 17 ఏళ్ళ లోపు సీనియర్లుగా మొత్తం 2 విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు. మొదటి బహుమతి ఐదు వేలు,రెండు, మూడు బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. మరో 20మంది విజేతలకు వెయ్యి రూపాయల కన్సోలేషన్ ప్రైజ్, గ్రీన్ సోల్జర్ అవార్డు, సర్టిఫికెట్ అందజేయబడుతుందని పేర్కొన్నారు. అంతేగాక పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి తాను గీసిన చిత్రం, వారి ఫోటోతో కూడిన పార్టిసిపేషన్ సర్టిఫికెట్ 24 గంటల్లో ఆన్లైన్ లో పంపబడుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ కుటుంబ సభ్యుల సహకారంతో చిత్రాన్ని గీసి ఆన్ లైన్ లో పంపించాల్సి ఉంటుందన్నారు. చిత్రంతో పాటు పూర్తి చిరునామా, విద్యార్థి పాస్పోర్ట్ సైజ్ ఫొటో కూడా ఆన్లైన్ లో పంపాలని, విజేతలను మార్చి 3 - ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ప్రకటించి మార్చి 22 - ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేయబడుతుందని రంగయ్య వెల్లడించారు.

# ఒలంపియా ఇంటర్నేషనల్ స్కూల్లో క్రీడోత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాధా కిషన్



**తూప్రాన్, జనవరి 29 (నిఘా న్యూస్):** ఒలింపియా ఇంటర్నేషనల్ స్కూల్, తూప్రాన్ క్రీడా మైదానంలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 బాల బాలికల క్రీడోత్సవాలు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ హాజరయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గంగాల సభా ధ్యక్షులుగా వ్యవహరించారు. విశిష్ట అతిథిగా మండల విద్యాధికారి పర్వతి సత్యనారాయణ, జిల్లా యువజన క్రీడల అధికారి పేట నాగరాజు, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, అథ్లెటిక్ అసోసియేషన్ మెదక్ జిల్లా కార్యదర్శి మధుసూదన్ క్రీడోత్సవాల పరిశీలకులు గంగమోహన్ రవికుమార్ టోర్నమెంట్ కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్ శర్మ పాల్గొని వీక్షించారు, టోర్నమెంట్లో ఉమ్మడి పది జిల్లాలలో హైదరాబాద్ మినహా మిగతా జిల్లాల నుండి 300 మంది క్రీడాకారులు, 40 మంది కోచ్, మేనేజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, మాధవరెడ్డి, గోవర్ధన్, చంద్రమోహన్, మాలతి, లతిఫా ఉన్నిసా, పద్మ, సరోజినీ, దేవేందర్ రెడ్డి, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



అమావాస్య సందర్భంగా ఐఎఫ్ మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం పాలిటెక్నిక్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతలు జూలూరు తిరుపతి గుప్తా, కొత్తపల్లి రమేష్ మంచి కంటి మహేష్ లా నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుబ్బు పాండయ్య గుప్త, జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి రమేష్, కోశాధికారి బోనగిరి శ్రావణ్ గుప్తా, బోనగిరి శ్రీనివాసు, నాగేష్ గుప్తా, కాసం సత్యనారాయణ,గంగిసేట్టి వెంకటేశం, మంజునాథ్ గుప్తా, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 29 (నిఘా న్యూస్):*

## శ్రీ గౌరీ కేదారనాథ్ ఆలయం

### ఫిబ్రవరి ఒకటిన శ్రీ గౌరీ కేదారనాద స్వామి కళ్యాణం



**నంద్యాల, జనవరి 29 (నిఘా న్యూస్):** స్వస్తి శ్రీ చాంద్రమాన శ్రీ క్రోది నామ సంవత్సర మాఘ శుద్ధ తదియా ఫిబ్రవరి ఒకటవ తేదీ మార్చ్ మూడవ తేదీ వరకు నంద్యాల జిల్లా రైతునగరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. శనివారం గోపూజ, గణపతి పూజ, పుణ్యహవాచనం, పంచగవ్యం, దీక్ష ఋత్విక్ వరుణ, అఖండ స్థాపన, అమ్మవారిని పెళ్లి కుమార్తెను చేయుట, నీరాజన మంత్ర పుష్పములు, సాయంత్రం మృత్సం గ్రహణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, మూలమంత్ర హెూమయులు, ధ్వజారోహణ, ఆలయ బలిహరణ తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

## సీఎం సహాయ నిధి అందజేసిన ఎమ్మెల్సీ



**తూప్రాన్, జనవరి 29 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలం దాతరపల్లి గ్రామ నివాసి కొలిచెలిమే అశోక్ గత కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది. తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేనందున సీఎం సహాయనిది పథకానికి దరఖాస్తు చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ 45 వేలు మంజూరు కావడం జరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితుడైన అశోక్ కు అందజేశారు. బాధితులు అశోక్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదోడికి ఒక వరంలా ఉన్నదని ఆపద సమయంలో ప్రమాదం జరిగిన కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉపయోగ పడుతుందని కొనియాడారు. ఇందులో గ్రామ కమిటీ చింతల జయరాములు ఉన్నారు.

## ఆరోగ్య కేంద్రాలలో వైద్యుల కొరత

### మంత్రి సత్యకుమార్ యాదవ్ కు సమస్యలను వివరించిన ఎమ్మెల్యే నాని



**చంద్రగిరి, జనవరి 29 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతి చేరుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ను, ఎమ్మెల్యే పులివర్తి నాని కలిశారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాళెం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరతవున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్ళినారు. వృద్ధులు మహిళలు, చిన్నపిల్లలు ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కొన్నపుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేనందువలన అక్కడ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లవలసివ స్తున్నది. అందువలన మండల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక గైనకాలజిస్ట్, జనరల్ మెడిసిన్ కు సంబంధించిన డాక్టర్లను, హాస్పిటల్ నందు 24 గంటలు అందుబాటులో వుండే విధంగా నియమించ వలసినదిగా మంత్రిని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలపై వ్యాపారులకు అవగాహన



**మేడ్చల్, జనవరి 29 (నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలో రద్దీగా ఉండే రహదారుల్లో వీధి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి బుధవారం మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విధి వ్యాపారాలు రద్దీగా ఉండే రోడ్లపై నిర్వహించవద్దని సూచించారు. అలా చేస్తే ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. వ్యాపారులు తమకు కేటాయించిన స్థలాల్లోనే వ్యాపారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్, ట్రాఫిక్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ కాంగ్రెస్ లో.. అందరూ ముఖ్య మంత్రులేనా..?

- కాంగ్రెస్ పార్టీలో మొదలైన లుకలుకలు
- బడా నాయకుల నుండి చోటా

నాయకుల వరకు ఇదే లొల్లి

**ఘట్ కేసర్, జనవరి 29 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో మొదలవుతున్న లుకలుకలు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ బడా నాయకుల నుండి చోటా నాయకుల వరకు కాలర్ లు ఎగరేస్తూ ప్రజల ముందు ఫోజులిస్తున్నారని సామాన్య ప్రజలు నవ్వుకుంటున్నారు. ప్రజాపాలన పక్కనబెట్టి ప్రజలకు అందాల్సిన పథకాలను సక్రమమైన పద్ధతిలో వారికి అందించే దిశగా అడుగులు వేయాల్సిపోయి, వారు వారే తోచుకుంటు విమర్శలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు నిరంతరం కృషి చేసిన సీనియర్ నాయకులు ఎందరో ఉన్నారు. వారిని పక్కన పెట్టి నిన్న మొన్న పక్క పార్టీలో నుంచి వచ్చిన నాయకులు సీఎం నా వాడు, మినిస్టర్ నావాడు, ఎమ్మెల్యే నా వాడు అంటూ భుజాలు తరుముకుంటూ ఫోజులిస్తున్నారెతప్ప ప్రజలకు ఓరుగబెట్టింది ఏమీ లేదని పలువురు వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రోటోకాల్ అనేది ఉండదని, మరికొందరి వాదన. దీంతో పార్టీని నమ్ముకున్న సామాన్య నాయకులపై పెద్ద భారం పడి పార్టీకి దూరమయ్యే అవకాశాలు లేక తప్పదని కొందరు హెచ్చరిస్తున్నారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న బడా నాయకులే ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారని పార్టీలోని నాయకులే అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు. పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తున్నారని మరికొందరు వాపోతున్నారు. ఒక నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యే స్థాయి నాయకులు ఉంటే పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ నాయకుడు దగ్గరికి వెళ్తే ఈ నాయకుడికి కోపం, ఈ నాయకుని దగ్గర వెళ్తే ఆ నాయకునికి కోపం వీరిద్దరి మధ్యలో సామాన్య కార్యకర్తలు నాయకులు మగ్గిపోతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రేపు పరిస్థితి ఎలా ఉంటుందోనని గ్రామస్థాయి, మున్సిపాలిటీ స్తాయి నాయకులు, కార్యకర్తలు భయపడుతున్నారు. నీతో కాంగ్రెస్ పార్టీకి త్వరలో తీరని లోటు వాటిల్లుతుందనేది చెప్పక తప్పదు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోకి రాష్ట్రస్థాయి మంత్రులు వస్తున్న సమాచారం కూడా పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇవ్వలేక పోతున్నారంటే ఎక్కడ ఈ లోపం ఆలోచించాల్సిన విషయమేనని కొందరు వాపుతున్నారు. ఇలాంటప్పుడు పార్టీలో గ్రామస్థాయి పదవులు ఎందుకని అందరు విమర్శిస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో ఉన్న పరిస్థితి. దీంతో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాల్సిన నాయకులు వెనుకంజ వేస్తున్నారు.



అంబర్ పేట డివిజన్ లోని దుర్గా నగర్,ఆజాద్ నగర్,ప్రేమ్ నగర్ బస్తీలలో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలలో కొత్త విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారని కార్పొరేటర్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్ఎఫ్ఏ భాస్కర్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాఫర్, జగత్ సింగ్, మోహన్, శ్రీను, శ్రీకాంత్, భాష, ముస్తఫా, సంతోష్ చారి,శివ, సాంసంమ్, తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 29 (నిఘా న్యూస్):*

## ఘనంగా శ్రీ విజయ గణపతి ఆలయ వార్షికోత్సవం



**మల్లాపూర్, జనవరి 29 (నిఘా న్యూస్):** మల్లాపూర్ మే ఫ్లవర్ పార్క్ శ్రీ విజయ గణపతి ఆలయం 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం అఖండ అభిషేకం, స్వామివారి అలంకరణ, సహస్రనామార్చన, సాయంత్రం ఘనంగా రథసేవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, శ్రీరాములు రెడ్డి, అనురాధ కృష్ణవేణి, వేణు వాసు పూజారి కృష్ణవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో పశు వైద్య శిబిరం



**వలిగొండ, జనవరి 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామం లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. 67 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేయడం జరిగింది. ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, వ్యాధి బారిన పడకుండా సకాలంలో టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యధికారి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పశు వులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. అదేవిధంగా చూడి పరీక్షలు చేయడం జరిగింది. దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది.రైతులకు కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువులపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా విటమిన్ ఇంజక్షన్లు ఇవ్వడం జరిగింది, పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి సంధ్య గోపాలమిత్ర సూపర్వైజర్ మహేష్, జేవివో వెంకటరమణ, మల్లేశం, ఉపేందర్, ప్రవీణ్ గోపాల మిత్రులు ఉపేందర్ బిక్షం, స్వామి, మల్లేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన ఆర్యవైశ్యులు



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 29 (నిఘా న్యూస్):** పోలీసుల అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలో తెలంగాణ రాష్ట్రంలోనే అన్నపురెడ్డిపల్లి ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచారు. దీనికి గాను హైదరాబాదులో నిర్వహించిన సభలో రాష్ట్ర డిజిపి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రంతో పాటు బహుమతిని, అందుకున్న సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ, ఆర్యవైశ్య సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,అభినందించి జీవితంలో ఇంకా మరెన్నో ఉన్నత అవార్డులు, పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దోసపాటి రాంబాబు, దోసపాటి శంకర్రావు, కేశెట్టి ముక్తేశ్వరరావు, దారా ప్రదీప్, ధారా మహేష్, గోళ్ళ పుల్లారావు, వనమా శీను, ధారా ప్రవీణ్, చల్లా పుల్లయ్య, కటారి రాజబాబు, కల్లోది నరసింహారావు, నడిపి, ఆచంట ఆంజనేయ, కోడుమూరి మోహన్ రావు, పసుమర్తి ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై



**కామారెడ్డి, జనవరి 29 (నిఘా న్యూస్):** వెహికల్ కన్సల్టింగ్ వ్యాపారి వద్ద లంచం తీసుకుంటూ కామారెడ్డి జిల్లా లింగంపేట సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. వివరాల్లోకి వెళ్తే ద్విచక్ర వాహనాలను అమ్మకాలు కొనుగోలు చేసే వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్ర యించాడు. వారి సూచనల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ జంక్షన్ వద్ద రూ.12,500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ బృందానికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. కాగా, గతేడాది డిసెంబర్ మొదటి వారంలో స్టేషన్ బెయిల్ విషయంలో లంచం తీసుకుంటూ అప్పటి ఎస్ఐ అరుణ్ కుమార్ ఏసీబీకి పట్టుబడ్డాడు. నేడు ఆయన స్థానంలో విధులు చేపట్టిన సుధాకర్ 40 రోజుల వ్యవధిలోనే లంచం తీసుకుంటూ దొరకడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## మూత్రంలో రక్తం వస్తే నిర్లక్ష్యం చేయ కూడదు

పాథాలాజిస్ట్ డా.టి.శ్వేత



**హైదరాబాద్, జనవరి 29 (నిఘా న్యూస్):** మూత్రంలో రక్తం వస్తుంటే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక దశలోనే సంబంధిత డాక్టర్లను సంప్రదించాలని, డాక్టర్ల సూచనలు ప్రకారం రక్త (హిమేట్యురియా) పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సలహా మేరకు మాత్రలు, ఔషధాలు వాడాలని పాథాలాజిస్ట్ డాక్టర్.టి.శ్వేతా వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అమీర్ పేట్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ వినాయక్ రావ్ ఆధ్వర్యంలో ఆసుపత్రికి సందర్శించిన రోగులకు సంబంధిత వైద్యనిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. మూత్రంలో రక్తం ఏర్పడడానికి కారణాలు తెలిపారు. కిడ్నీలో రాళ్లు ఏర్పడడం, మూత్ర బ్లాడర్ లో రాళ్లు ఏర్పడడం, మూత్ర ఇన్ఫెక్షన్, కిడ్నీ ఇన్ఫెక్షన్, బ్లాడర్ ఇన్ఫెక్షన్, క్యాన్సర్ వ్యాధి లక్షణాలు సైతం ఉండవచ్చునని కారణాలు తెలిపారు. కొన్ని రకాలైన మాత్రలు వాడటం వలన మూత్రం ఎర్ర రంగులు వస్తుందని, దానికి ఏలాంటి భయపడవలసిన అవసరం లేదని సూచించారు. యూరిన్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు మూత్రంలో మంట, జ్వరం రావడం, రాళ్లు ఏర్పడిన వారిలో పొత్తికడుపు భాగం నుంచి కడుపు వరకు నొప్పి వస్తుందని వెల్లడించారు. క్యాన్సర్ లక్షణాలు ఉంటే బరువు తగ్గడం, మూత్రంలో రక్తం కారడం తదితర లక్షణాలు పేర్కొన్నారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి స్కానింగ్, మూత్ర పరీక్షలు, కిడ్నీ పరీక్షలు, యూరిన్ కల్చర్ పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాల్సి ఉంటుందని సూచించారు. దీంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు సులభతరం అవుతుందని స్పష్టంగా వివరించారు. వ్యాధి నిర్ధారణను బట్టి, తగిన వైద్యం అందించడం జరుగుతుందని వెల్లడించారు. అధిక నీరు త్రాగడం వలన చిన్న రాళ్లు ఉంటే యూరిన్లో వెళ్ళిపోతాయని అన్నారు. పెద్ద రాళ్లు ఉంటే కిడ్నీ వైద్య నిపుణులు వైద్య సేవలు అందించిన అవసరం ఉంటుందని తెలిపారు. క్యాన్సర్ లక్షణాలు ఉంటే కిడ్నీ బయాప్సీ, మైక్రోస్కోపి, సిటీ అబ్డామిన్, ద్వారా క్యాన్సర్ నిర్ధారణ అవుతుందని సూచించారు. క్యాన్సర్ స్థాయిని బట్టి వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కిడ్నీ క్యాన్సర్ ను నిర్లక్ష్యం చేస్తే, శరీరంలోని ఇతర అవయవాలకు క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని పునరుద్ఘాటించారు. పైన లక్షణాలు కనిపించిన వెంటనే, ప్రాథమిక దశలోనే వైద్యం చేయించుకుంటే వ్యాధి నయమవుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. వయసు పైబడిన వారిలో క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే అత్యంత జాగ్రత్తలు పాటించవలసి వస్తుందని సూచించారు.

## కంది, మిరప పంటను పరిశీలించిన అధికారులు



**బెల్లంకొండ, జనవరి 29 (నిఘా న్యూస్):** మండలంలోని వెంకటాయపాలెం, మాచాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కంది, మిరప పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య ఈ కార్యక్రమంలో రబి లేత కంది మొగ్గ పూతదశలో ఉన్నందున చీడ పురుగులు ఆశించకుండా 5 శాతం వేపగింజల కాషాయం లేదా వేప నూనె పిచికారి చేయుట వలన తల్లి రెక్కల పురుగులు పైరుపై వాల కుండా,గుడ్డు దశలు నిర్మూలన, లార్వ దశలు వృద్ధి చెందకుండా పంటను కాపాడుకోవచ్చని తెలిపినారు.మారుక ఆకు చుట్టు పురుగు, శనగ పచ్చ పురుగు ఆశించినచో నివారణకు గాను స్పైనోశాడ్ 60 మి.లీ.ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. మిరప లో తల మాడు తెగులు ఆశించి కొమ్మ, పూతలు పై నుండి ఎండుచున్నవి నివారణకు గాను కెప్తాన్ లేదా కాపర్ ఆక్సీ క్లోట్రైడ్ మొక్క బాగాలు తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. తామర పురుగు ఆశించి పైముడత ఏర్పడు చున్నది. నివారణకు గాను పిప్రోనిల్ 400 మి లీ ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. మిరప లో మిడ్జి ఈగ ఆశించి బుడ్డకాయలు ఏర్పడుతున్నవి. వాటి నివారణకు గాను మెయిడెన్ లేదా ఇండ్యూరర్ 400 మి లీ.ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు ప్రత్యుష, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి రహమతుల్లా, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మల్లేశ్వరి, అనంత లక్ష్మీ, అంజలి పద్మావతి, సరస్వతి, మేళం శ్రీరామమూర్తి, తోట కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, రామకృష్ణ, గుడిసె కొండయ్య రైతులు పాల్గొన్నారు.

## వార్డు ప్రజలకు రుణపడి ఉంటాను

సంతృప్తికరంగా

ఐదేళ్ల పాలన: అమరం సరస్వతి



**మేడ్చల్, జనవరి 29 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ లో 4వ వార్డ్ కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల సన్మానించడం సంతోషంగా ఉందని అమరం సరస్వతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ఎన్నుకున్న ప్రజలకు బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పాలకవర్గానికి, అధికారులకు సిబ్బందికి, మీడియా మిత్రులకు, అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చిన్నప్పటి నుంచి ఆర్ఎస్ఎస్ (రాష్ట్ర సేవికా సమితి)లో సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యురాలిగా పనిచేసిన అనుభవంతో సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగు పెట్టానని ఐదు సంవత్సరాలలో తన శాయశక్తుల ప్రయత్నం చేసి 4వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశానని తెలిపారు. బీజేపీ సిద్ధాంతాలను పునికి పుచ్చుకొని అందరినీ కలుపుకొని పోయి అన్ని కార్యక్రమాలను ఈ ఐదు సంవత్సరాలలో దిగ్విజయంగా పూర్తి చేయగలిగాను అని అన్నారు. తన వార్డ్ ప్రజలకు ముఖ్యంగా ఏ కార్యక్రమం చేసిన అండగా నిలబడి నాకు సహాయ సహకారాలు అందించిన జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, బిజెపి కౌన్సిలర్లు సముద్రాల హంస రాణి కృష్ణ గౌడ్, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, సాగర బోయిన రజిత వెంకటేష్, మున్సిపల్ బిజెపి కార్యవర్గానికి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఛలో హైదరాబాద్ లక్ష డప్పులు వేయి గొంతుకలు

40 డప్పులను బహుకరించిన

కార్పొరేటర్ విజయ శ్రీ




**వరంగల్, జనవరి 29 (నిఘా న్యూస్):** మహానగరంలోని కాజీపేట 63వ డివిజన్ లో హలో మాదిగ చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరుకావాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా స్థానిక 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ ప్రారంభించారు. ఫిబ్రవరి 7 తారీఖున జాతీయ బహుజన నాయకుడు పద్మభూషణం అవార్డు గ్రహీత మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం అనుక్షణం పోరాడే నాయకుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వేయి గొంతుకలు కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా బుధవారం డప్పు సంఘ పెద్దలకు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సొంత డబ్బులతో సంఘ పెద్దలకు 40 డప్పులను బహుకరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బహుజనులు దళిత బిడ్డలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయం వంతం చేయాలని డప్పు చాటించుకుంటూ ప్రచారం చేసిన కార్పొరేటర్. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గబ్బటి శ్రీనివాస్ ఆరూరి సాంబయ్య బొల్లె కుమార్ స్వామి సిరిపాక కుమార్ స్వామి పోగుల రాకేష్ బర్గల వినయ్, దీన రేణిగుంట్ల మహేష్ పర్వీన్ ఖాన్ బిలాల్ బబ్లు తబ్బు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజలు



**ఉప్పల్, జనవరి 29 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా బుధవారం శ్రీ కాలభైరవ భైరవ స్వామి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జెట్టా కిషోర్, పిల్లి నాగరాజు, మోస శేఖర్, ఆల్వాల్ నాగరాజు ఆలయ ప్రధాన అర్చకులు కన్నయ్య, ఆలయ కమిటీ సభ్యులు కంచ మీది శివయ్య, వినోద్ రెడ్డి, నిరంజనా చారి, పూజల లక్ష్మణ్, ఉపేందర్, ఈగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా

అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**భువనగిరి, జనవరి 29 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్‌లు ప్రమాదాలకు, అనారోగ్య బారిన పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని, అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వార మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్సగ్రెషియా ఇవ్వాలని, కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత పాల్గొన్నారు.

## గోదాంలో మహిళ అనుమానాస్పద మృతి





**బిక్కవోలు, జనవరి 29 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో మహిళ తెల్లవారుజామున వాకింగ్ అని వెళ్లి తను పనిచేసే సంచులు తయారీ గోదాంలో మరణించి ఉండటం వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకి వెళితే కురుపూడి లలితేశ్వరి (33) స్వగ్రామం పందలపాక. పెళ్లయిన తర్వాత పందలపాకలోనే ఉంటూ రొంగల శ్రీనివాస్ కి చెందిన సంచుల తయారీ గోదాంలో గుమస్తాగా ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే బుధవారం తెల్లవారుజామున వాకింగ్ అని వెళ్లి ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాకపోవడం, ఇంతలో గోదాం తెరవడానికి వచ్చిన యజమాని రొంగల శ్రీనివాస్ కింద పడి ఉన్న మహిళను చూసి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా అప్పటికే మృతి చెందినట్లు ఉండడం ముఖంపై గాయాలు చుట్టూ రక్తపు మరకలు ఉండడంతో వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న ఎస్సై రవిచంద్ర కుమార్, సీఐ సుమంత్ పర్యవేక్షణలో ప్రాథమిక దర్యాప్తులో భాగంగా డాగ్ స్క్వాడ్, క్రైమ్ టీంని రప్పించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ మరణాన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయడం జరిగిందని శవపరీక్ష నిమిత్తం మృత దేహాన్ని అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు సీఐ సుమంత్ తెలిపారు.



## సీనియర్ సిటిజన్ల సలహా... ఓ జీవితాన్ని మలుపు తిప్పుతుంది

**నగర అభివృద్ధిలో సీనియర్ సిటిజన్ల సేవలు వెల కట్టలేనివి**

**పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**పీర్జాదిగూడ, జనవరి 29 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో సీనియర్ సిటిజెన్స్ చేస్తున్న సేవలు, వారి సలహాలు,సూచనలు అమూల్యమైనవని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్ అస్సోసియేషన్ అధ్యక్షులు పీ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మేయర్ పాల్గొన్నారు. వృద్ధులు తమ ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో సూచనలు, సలహలు ఇచ్చారు. ఎన్నో సంవత్సలుగా ఎదురుచూస్తున్న శాశ్వత భవనం కల త్వరలోనే నెరవేరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాలక మండలి సుమారు రూ.30 లక్షలతో తీర్మానం చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నగర ప్రజలకు సేవ చేసే అవకాశం కలిపించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ సీనియర్ సిటిజన్ భవన నిర్మాణానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మద్ది యుగేందర్ రెడ్డి, అస్సోసియేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,ఉపాధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలకు... టెక్నికల్ అఫీషియల్ గా పరుశ రాముడు



**కర్నూల్, జనవరి 29 (నిఘా న్యూస్):** ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలకు టెక్నికల్ అధికారిగా కర్నూలు జిల్లాకు చెందిన పరుశ రాముడు ఎంపికయ్యారు. ఫిబ్రవరి నెల 1 తేదీ నుంచి 3 వ తేదీ వరకు నేపాల్ దేశంలోని కోసి, ఇతహరి పట్టణంలో జరుగునున్న రెండవ ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలు టెక్నికల్ అఫీషియల్ గా ఎంపికైనట్టు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు పరుశ రాముడు తెలిపారు. పోటీలలో పాల్గొనే భారత జట్టుతో ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పరుశ రాముడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ , షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదాలో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరంలో నిర్వహించిన మొదటి వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పోటీలకు భారత జట్టు మేనేజర్ గా వ్యవహరించినట్టు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచితంగా డేటా ఇంజనీర్ కోర్సు

**శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ**



**హైదరాబాద్, జనవరి 29 (నిఘా న్యూస్):** తెలంగాణ యువతకు విలువైన కెరీర్ అవకాశాలను అందించే ప్రయత్నంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ, శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజనీరింగ్ రంగంలో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలతో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లను సన్నద్ధం చేయడం ఈ చొరవ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కోర్సుకు అర్హత బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్ లేదా ఎంసీఏలో డిగ్రీలు కలిగి ఉన్న 2021-24 పాస్-అవుట్ గ్రాడ్యుయేట్లందరికీ అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కార్యక్రమం డేటా ఇంజనీరింగ్‌లో ప్రయోగాత్మక అనుభవాన్ని అందిస్తుందని, పాల్గొనేవారు ఈ రంగంలో సంబంధిత నైపుణ్యాలను పొందేలా చూస్తారని తెలిపారు. ప్రోగ్రామ్‌లో భాగంగా, విజయవంతమైన అభ్యర్థులు కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందుకుంటారని చెప్పారు. డేటా ఇంజనీరింగ్‌లో కెరీర్‌లోకి ప్రవేశించడంలో వారికి ఇది సహాయ పడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం %షషష.ంవ్ష్త్రబ.ఖఱ%లో నమోదు చేసుకోవచ్చన్నారు. లేదా ఫోన్ 9052372023 నెంబర్ కు కాల్ చేయాలన్నారు.

# ప్రత్యేకాధికారి చేతికి.. తుక్కుగూడ, జల్పల్లి మున్సిపాలిటీలు

**ప్రత్యేక అధికారికి పూల మొక్కను అందజేసిన కమిషనర్ వాణిరెడ్డి**



**మహేశ్వరం, జనవరి 29(నిఘా న్యూస్):** తుక్కుగూడ, జల్పల్లి మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సిడిఎంఏ (జెడిఎం) అధికారి బి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఒక పార్టీలో గెలిచిన కౌన్సిలర్లు మరో పార్టీల చేరడం అదే సమయంలో అభివృద్ధి నిధులను పలానా పార్టీ ఛైర్మన్ నొక్కేశారని అవినీతి ఆరోపణలు. ఆ పార్టీ చేతిలో చైర్మన్ పదవి ఉన్నపుడు ఆ పార్టీ కౌన్సిలర్లకి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం. మరో పార్టీ కౌన్సిలర్లకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపించడం. అభివృద్ధి జరగలేదన్న విమర్శలు, ప్రతి విమర్శలు చోటు చేసుకున్నాయి. తుక్కుగూడలో బిఆర్ఎస్ చైర్మన్ అనూహ్యంగా బిజెపిలో చేరడంతో ఆ పార్టీ కౌన్సిలర్లే కోర్టులో కేసు వేయడం. కోర్టు గెలవడం మూడు నెలల పాటు చైర్మన్ పదవిని మరో వ్యక్తి నిర్వహించడం సంచలనంగా మారింది. ఇలా ఈ రెండు మున్సిపాలిటీ పరిధిలో రాజకీయాలను రసవత్తరంగా మారిన తుక్కుగూడ, జల్పల్లి పురపాలికల్లో ఇప్పుడు రాజకీయాల కతీతంగా ప్రత్యేకాధికారి నియామకమయ్యారు అయితే మళ్లీ ఎన్నికలు జరిగేంతవరకు ప్రత్యేక అధికారి పాలన కొనసాగనున్నది. బీసీ రిజర్వేషన్ల అంశం తేలే వరకు ప్రత్యేకాధికారుల పాలనే పాలకవర్గాల గడువు ముగిసిన మున్సిపాలిటీల్లో వెంటనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు లేకపోవడంతో ప్రత్యేక అధికార పాలన ఎక్కువ రోజులే కొనసాగే అవకాశాలు ఉన్నాయి. బీసీ రిజర్వేషన్ల అంశం ఒక కొలిక్కి వస్తేగానీ ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదు. మున్సిపాలిటీల్లో పాలక మండళ్ల గడువు ముగియక ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఒకవైపు రిజర్వేషన్ల అమలు, మరోవైపు పథకాల తదితర అంశాల విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టతకు రాలేకపోతోంది. రిజర్వేషన్లు అమలు చేయకపోతే బీసీ వర్గం నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందన్న ఆందోళన పాలక వర్గాల్లో ఉంది. అయితే ప్రత్యేక అధికారి పాలన ఎక్కువ రోజులు కొనసాగిస్తే ఎక్కడికి అక్కడికి అభివృద్ధి ఆగిపోతుందని, కాలనీ బస్తీలలో మౌలిక వసతులు సమకూరడం కష్టంగా మారుతుందని అభిప్రాయం ప్రజల్లో వినిపిస్తుంది.

**జల్పల్లి మున్సిపాలిటీ సమస్యల మున్సిపాలిటీ**

జల్పల్లి మున్సిపాలిటీ విషయానికి వస్తే ఈ మున్సిపాలిటీ అభివృద్ధిలో వెనకబడిన మున్సిపాలిటీ . ఇక్కడ పేదలు అత్యధికంగా నివాసం ఉంటారు. కాల నీలు, బస్తీలు రహదారులలో నిత్యం మురుగునీరు పారుతుంటుంది.ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన లేక ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై చెత్త వేస్తుంటారు. సీజన్ వ్యాధులతో ప్రజలు వివిధ రోగాల బారిన పడుతుంటారు. ఇటీవల ఈ మున్సిపాలిటీలో ఇద్దరు మృతి చెందారు. ఎంతోమంది మలేరియా వంటి వ్యాధుల బారిన పడ్డారు. ఈ మున్సిపాలిటీలో సమస్యలు తీర్చడం అనేది కత్తిమీద సాము లాంటిది. కొత్తగా వచ్చిన ప్రత్యేక అధికారి శ్రీనివాస్ జల్పల్లి మున్సిపాలిటీ లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

**ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి..**

ప్రత్యేక అధికారిగా బి శ్రీనివాస్ కు ఆయా మున్సిపాలిటీల కమిషనర్లు అధికారులు సాదరంగా ఆహ్వానించి పూల మొక్కలు అందజేసి ఘనంగా సన్మానించారు. అధికారి శ్రీనివాస్ వివిధ సెక్షన్ల అధికారులు సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లను, సిబ్బందిని పరిచయం చేశారు వార్డుల్లో పారిశుద్ధ్యం నిర్వహణ ,ఆస్తి పన్ను వసూలు ,ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డుల్లో అభివృద్ధి పనుల పురోగతి అకౌంట్ విభాగంలో బ్యాలెన్స్ చెల్లింపులు ఆడిట్ అభ్యంతరాలు, బ్యాంకు లింకేజీ తదితర అంశాలపై ఆరా తీశారు. మున్సిపాలిటీలో ప్రజలకు అవగాహన కల్పించి, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ మేనేజర్ పర్వతాలు, ఏయ్ పి. గుణాకర్, టిపిఓ వెంకట్ రఘునాథ్ ,సీరియల్ అసిస్టెంట్ మల్లేష్, పహాడీషరీఫ్ మున్సిపాలిటీ ఆర్. ఓ. జ్యోతి రెడ్డి ,భానుచందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాచివాని సింగారంలో... రెవెన్యూ అధికారుల కూల్చివేత డ్రామాలు

- బేరం కుదిరితే నిర్మాణాలు తెగితే కూల్చివేతలు
- ఘట్కేసర్ రెవెన్యూ అధికారుల విధానం
- అధికారులకు నేతలకు కాసులు కురిపిస్తున్న సర్వే నంబర్ 66 ప్రభుత్వ స్థలం
- లక్షలాది రూపాయలు సమర్పించుకుని సమిధలు అవుతున్న పేదలు





**ఘట్కేసర్, జనవరి 29 (నిఘా న్యూస్):** కాచవాని సింగారం సర్వే నెంబరు 66 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు కూల్చివేతల డ్రామాలు రక్తి కట్టిస్తున్నాయి. సర్వేనెంబర్ 66 ప్రభుత్వ స్థలం అటు అధికారులకు ఇటు నేతలకు లక్షలాది రూపాయలను సంపాదించి పెడుతుంది అనడంలో సందేహం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఇక్కడి కబ్జాలను మాత్రం అరికట్ట లేకపోతున్నారు. అదే సమయంలో బేరాలు కుదరక కూల్చివేతలు సైతం చేపట్టడం ప్రజలను గందరగోళానికి గురిచేస్తుంది. ఈ ప్రభుత్వ స్థలంలో జర్నలిస్టులు సైతం పాగా వేసేందుకు ప్రయత్నాలు చేశారని వినికిడి. అయితే ఎవరైనా సరే మాకు లంచాలు ఇవ్వనిదే ఇక్కడ కట్టుకోవడం కుదరదని, నేతలు అధికారులు స్పష్టం చేయడంతో వారు తమ ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు తెలిసింది. అయినా ప్రభుత్వ భూమిని అడ్డుపెట్టుకొని బోగస్ పట్టా సర్టిఫికెట్ల దందా యధేచ్ఛగా కొనసాగుతుంది. అదే సమయంలో వాటికి అనుమతులు ఇచ్చేందుకు గతంలో సర్పంచిగా పనిచేసిన ఓ నేత పేరుతో పంచాయితీ ముద్రలను సృష్టించి సంతకాలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇంత జరుగుతున్నా స్థానికులు అనేకసార్లు ఫిర్యాదు చేసినా,ఏ అధికారి స్పందించక పోవడం గమనార్హం. ఇకనైనా హైడ్రా అధికారులు సర్వేనెంబర్ 66 లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంలో అనేకమంది పేదలు లక్షలాది రూపాయలు సమర్పించుకుని అధికారులు, నేతల మధ్య సమిధ లవుతుండడం ఆందోళనకరమైన విషయం. ఇకనైనా అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర సర్వే జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని భవిష్యత్తు అవసరాల కోసం ఆ స్థలాన్ని వాడుకోవాలని సూచించారు.

## పాత్రికేయులు సలీం మృతదేహం లభ్యం

**గోదావరి లాకుల వద్ద తేలిన దేహం**

**నిర్ధారించిన భార్య, బంధువులు**





**పెదపూడి, 29 జనవరి (నిఘా న్యూస్):** సామర్లకోట భీమేశ్వరాలయం కొత్త వంతెన పైనుంచి గోదావరి కాలువలో దూకి ఆత్మహత్య కు పాల్పడిన పెదపూడి మండలానికి చెందిన పాత్రికేయుడు షేక్ సలీం మృతదేహం బుధవారం లభ్యమైంది. సామర్లకోట - కాకినాడ రోడ్డులోని గోదావరి కాలువలో లాకులు దాటిన తరువాత గుర్రపు డెక్క మధ్యలో నీటిలో మృతదేహం తేలియాడి ఉండటాన్ని పోలీసులు కనుగొన్నారు. దానితో మృతదేహన్ని బయటకు తీసి సలీం భార్య, కుటుంబీకులకు సమాచారం అందించారు. దానితో వారు చేరుకొని మృతదేహం సలీందే నని నిర్ధారించారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం రాత్రి 7 గంటల ప్రాంతంలో స్థానిక రైల్వే గేట్ సమీపంలో ఉన్న భీమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే వంతెన పైనుంచి గోదావరి కాలువల దూకి ఆత్మహత్యకు పాల్పడగా అతని కోసం పోలీసులు నిత్యం గాలింపు చర్యలు కొనసాగించారు. పెదపూడి గ్రామానికి చెందిన షేక్ సలీం పలు పత్రికలతో పాటు పలు మీడియా ఛానల్లలో, జర్నలిస్ట్ యూనియన్ నాయకునిగా పనిచేశారు. దానిలో భాగంగానే కొంతకాలం పాటు సలీం సామర్లకోట పట్నంలోని ఇస్మాయిల్ నగర్ లో నివసించారు.అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగాపాత్రికేయులు సలీం ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. కాగా గోదావరి కాలువలో 20 రోజులు పాటు మృతదేహం ఉండిపోవడంతో ముఖం పూర్తిగా పాడై గుర్తుపట్టనంతగా పాడవగా సలీం ధరించిన దుస్తులను బట్టి బంధువులు మృతదేహం సలీం దిగా గుర్తించారు. కాగా మృతదేహం బాగా పాడవడంతో అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. దీనిపై కేసు నమోదు చేసి స్థానిక సిఐ కృష్ణ భగవాన్ ధర్యాప్తు చేస్తున్నారు.



డీజీపీ ద్వారకా తిరుమలరావు గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో ఉన్న సమస్యలను డీజీపీకి వివరించారు.వారి వెంట గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఉన్నారు.

- బెల్లంకొండ, జనవరి 29(నిఘా న్యూస్):

## గోల్నాకలో ఆక్రమ నిర్మాణం కూల్చివేత




**అంబర్ పేట జనవరి 29 (నిఘా న్యూస్)** నిఘా తెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు. గోల్నాక శాంతినగర్ లో ఆక్రమంగా భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు నిఘా దినపత్రిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు మంగళవారం నిఘా దినపత్రికలో 'సెట్ బ్యాక్ లేకుండా రహదారిపైనే బహుళ అంతస్తుల భవన నిర్మాణం' అనే శీర్షికతో వార్తా కథనం ప్రస్తుతమైనది. దీనిపై స్పందించిన టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యలు బుధవారం ఆక్రమ నిర్మాణం వద్దకు చేరుకుని సిబ్బందితో కూల్చివేత పనులను చేపట్టారు.

## గచ్చిబౌలిలో విదేశీ యువతులతో వ్యభిచారం

**గుట్టు రట్టు చేసిన మాదాపూర్ ఎస్ ఓ టీ పోలీసులు**

**పోలీసుల అదుపులో తొమ్మిది మంది విదేశీ యువతులు**



**శేరిలింగంపల్లి, జనవరి 29 (నిఘా న్యూస్):** గచ్చిబౌలిలో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గౌలిదొడ్డిలోని టీఎన్జీఓ కాలనీలో ఓ వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా ఫారిన్ అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు వ్యభిచార గృహంపై మాదాపూర్ ఎస్ఓటీ, టాస్కోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఈ క్రమంలో అక్కడ కెన్యా, టాంజానియా, బ్యాంకాక్ కు చెందిన విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. 9మంది విదేశీ యువతుల్ని అమ్మాయిలను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిర్వాహకుడి కోసం మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు గాలిస్తున్నారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉన్నది.

## ఒంటరి మహిళపై కత్తితో దాడి

**బంగారు ఆభరణాలు చోరీ**

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**



**శేరిలింగంపల్లి, జనవరి 29 (నిఘా న్యూస్):** ఒంటరి మహిళపై కత్తితో దాడి చేసి బంగారు ఆభరణాల కోసం ఎత్తుకెళ్ళిన వ్యక్తిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 20 గ్రాముల బంగారు గాజులు, ఓ బైక్, సెల్ ఫోన్ తో పాటు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో ఓ అపార్ట్మెంట్‌లో ఒంటరిగా ఉంటుంది. ఈ క్రమంలో ఆ మహిళపై బుధవారం హరీష్ క్రిష్ణ అనే వ్యక్తి కత్తితో దాడి చేసి బంగారు గాజులు ఎత్తుకెళ్లాడు.హరీష్ క్రిష్ణ గచ్చిబౌలిలోని ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం నిర్వర్తిస్తున్నాడు. హరికృష్ణ గత కొంతకాలంగా జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించిన పోలీసులు. హరీష్ కృష్ణ అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన మాదాపూర్ పోలీసులు.

# వేసవిలో విద్యుత్.. సమస్యల పరిష్కారానికి 540 కోట్లు

- షాపూర్ నగర్, మేడిపల్లి, బి ఎల్ నగర్, బోడుప్పల్, ఉప్పల్ బాగయత్ లో 37.83 కోట్ల వ్యయంతో సబ్ స్టేషన్ ల నిర్మాణం
- ప్రత్యేక నోడల్ అధికారి, చీఫ్ ఇంజినీర్ కామేష్

**ఉప్పల్, జనవరి 29(నిఘా న్యూస్):** రానున్న వేసవిలో విద్యుత్ కష్టాలు తలెత్తకుండా అధికారులు 540 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ప్రత్యేక నోడల్ అధికారి చీఫ్ ఇంజనీర్ కామేష్ తెలిపారు. బుధవారం ఉప్పల్ లోని హబ్సిగూడ ఎస్. ఈ. కార్యాలయంలో నోడల్ అధికారి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వివరాలను విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సమ స్యలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా కోసం సత్వర చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మేడ్చల్, హబ్సిగూడ సర్కిళ్ల పరిధిలో సూపరిండెంట్ ఇంజనీర్లు బ్రహ్మం, రవికుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రెండు సర్కిల్ పరిధిలో ఓవర్ లోడ్, లో వోల్టేజి సమస్యలను పరిష్కరించి మెరుగైన విద్యుత్ సరఫరా కోసం అవసరమైన చర్యలు చేపట్టేందుకు విద్యుత్ ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

నోడల్ ఆఫీసర్, చీఫ్ ఇంజ నీర్ కామేష్‌తో పాటు సర్కిల్ సూపరిండెంట్ ఇంజ నీర్లు, డివిజనల్ అధికారులు, అసిస్టెంట్ డివిజనల్ అధికారులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో నియంత్రి కల సామర్థ్యం పెంచుతూ అవసరమైన చోట పవర్ ట్రాన్స్ఫార్మ ర్లను బిగించనున్నట్లు నోడల్ అధికారి తెలిపారు . మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటి ష్టపరిచేందుకు సిద్ధమైనట్లు తెలిపారు.

ప్రతి 33/11కెవి ఉపకేంద్రాల నుంచి అత్యవసర పరిస్థితు లలో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్‌ను పునరుద్ధించేందుకు పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. 200 కోట్లతో బౌరంపేటలో 132 కె.వి సబ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. షాపూర్ నగర్, మేడిపల్లి, బి ఎల్ నగర్, బోడుప్పల్, ఉప్పల్ బాగయత్ తదితర ప్రాంతాలలో రూ. 37.83 కోట్ల వ్యయంతో నాలుగు సబ్ స్టేషన్ లో ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. 762 డిటిఆర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు, 33 కెవి 18 బెనిఫికేసన్ ఇంటర్ లింక్స్ లెన్స్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. 11 కెవి బైపాస్ స్టేషన్ ఇంటర్ లింక్స్ కోసం 145 కొత్త వాటిని నెలకొల్పుతున్నట్టు చెప్పారు. విద్యుత్ సమస్యలు ఏర్పడినప్పుడు, 1912టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. మేడ్చల్, హబ్సిగూడ సర్కిల్‌ల కంట్రోల్ రూమ్ లోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేడ్చల్ విద్యుత్ వినియోగదారులు 7382618971, హబ్సిగూడ సర్కిల్ వినియోగదారుల కోసం 9491039018 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com